PRGI Regd. No : APTEL/26/A0819



నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 68 | శనివారం 20, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02
Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari



2లో

## బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని
# నిర్మిస్తాయి
## మాకు ఇగోలు లేవు
### కోల్‌కతాలో నారా లోకేశ్

జూన్ 19 : బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మించగలవని, రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ తోనే దేశాభివృద్ధి సాధ్యమని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. స్పీడ్, స్టెబిలిటీ,

## రైతులకు కూటమి ప్రభుత్వం
# గుడ్ న్యూస్

అమరావతి, జూన్ 19 : రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదలకు కూటమి ప్రభుత్వం



ముహూర్తం ఖరారు చేసింది. శనివారం (జూన్ 20వ తేదీ) పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని లింగం గుంట్లలో జరిగే కార్యక్రమంలో ఈ నిధులను సీఎం చంద్రబాబు నాయుడు విడుదల చేయనున్నారు. 2026–27 ఆర్థిక సంవత్సరంలో తొలి విడత నగదును అన్నదాతల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ ద్వారా ఈ ఏడాది తొలి విడతగా రూ. 3,125 కోట్లు పంపిణీ చేయనున్నారు. ఈ నగదు ద్వారా 46.85 లక్షల మంది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. మరో వైపు శనివారం (జూన్ 20వ తేదీ) ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం కింద నిధులను విడుదల చేస్తోంది. పశ్చిమ బెంగాల్ హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, ఏపీ ప్రభుత్వం ఒకే రోజు రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి. ఇంకో వైపు జూన్ 30వ తేదీన రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోజు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధులను విడుదల చేయనున్నారు.

## రామమందిరంలో ఏం జరుగుతోంది?..
## నిర్వహణపై మిశ్రా సంచలన వ్యాఖ్యలు



2లో



## కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని
# నిలబెట్టుకున్నాం

♦ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

2లో

## ఫుట్‌పాత్‌పై నడక ప్రాథమిక హక్కు
### సుప్రీంకోర్టు కీలక తీర్పు

- ఫుట్‌పాత్‌పై నడవడం ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు ప్రకటన
- మోటారు వాహనాల కన్నా పాదచారులకే అధిక ప్రాధాన్యం
- ఫుట్‌పాత్‌ల నిర్మాణం, నిర్వహణ స్థానిక సంస్థల బాధ్యత అని స్పష్టీకరణ
- కర్ణాటకలో బాలుడి మృతి ఘటనపై విచారణ సందర్భంగా కీలక తీర్పు



2లో

## చీలిక దిశగా శరద్‌పవార్ ఎన్సీపీ!



2లో

ముంబై, జూన్ 19 : మహారాష్ట్రలో శివసేన (యూబీటీ) చుట్టూ రాజకీయ దుమారం రేగుతుండగా తాజాగా శరద్ పవార్ ఎన్‌సీపీ–ఎస్పీ సైతం ఆ దిశగానే వెళ్తున్నట్టు ఊహాగానాలు వెలువడుతున్నాయి. శరద్ పవార్ వర్గానికి చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు తమతో సంప్రదింపులు సాగిస్తున్నట్టు అజిత్ పవార్ నేషనలిస్ట్ పార్టీ (NCP) బాంబు పేల్చింది. దీంతో ప్రస్తుతం శివసేన ఎదుర్కొంటున్న పరిస్థితినే ఎన్‌సీపీ ఎస్పీ ఎదుర్కొనే అవకాశం ఉందంటూ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

మాతో సంప్రదింపులు నిజమే

శరద్ పవార్ పార్టీకి చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు తమ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నట్టు ఎన్‌సీపీ సీనియర్ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా ధర్మారావు ఆత్రం వెల్లడించారు. దీంతో రాబోయే



## రాహుల్ పీఎం, రేవంత్ మరోసారి సీఎం కావడం ఖాయం

మిగతా 2లో...



## జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ
# ప్రారంభోత్సవం..
### పార్టీ జెండా ఆవిష్కరించిన పవన్

హైదరాబాద్, జూన్ 19 : ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో ఘనవిజయం సాధించి, కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా మారిన జనసేన పార్టీ.. ఇప్పుడు పొరుగు రాష్ట్రమైన తెలంగాణపై తన రాజకీయ దృష్టిని కేంద్రీకరించింది. రాష్ట్రంలో పార్టీ విస్తరణ, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా సరికొత్త వ్యూహాలతో దూకుడు పెంచింది. ఇందులో భాగంగానే హైదరాబాద్‌లోని మణికొండ (మల్కం చెరువు సమీపంలో) నూతనంగా నిర్మించిన జనసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయం శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనసేన జెండాను ఆవిష్కరించి కార్యాలయంలోకి అడుగుపెట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి నమస్కరించి, రాష్ట్ర నాయకులతో ముచ్చటించారు.

గ్రేటర్ ఎన్నికలే తొలి లక్ష్యం!

రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగుతుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఒంటరిగానైనా సరే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తామని, క్షేత్రస్థాయిలో

2లో

నేటిపత్రిక ప్రజాసీమ
PRGI Regd. No : APTEL/26/A0819
జాతీయ తెలుగుదినపత్రిక



# విద్యార్థులకు నోటు పుస్తకములు పంపిణి

జూన్ 19(గుడివాడ):శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మసిముక్కు దుర్గ దేవరాయలు యాదవ్ ( సినిమా నటుడు) సహకారంతో స్థానిక జగన్నాధపురం లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ( పోలీస్ బడి )నందు చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకములు పంపిణి చేసారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య ప్రముఖులు ఆర్యవైశ్య కళ్యాణ మండవం మాజీ కార్యదర్శి తిరువీధుల శ్రీరాములు విచ్చేసి పుస్తకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య , యాదవ సంఘం నాయకులు జాజుల తాతారావు, స్కూల్ హెచ్ ఎం కిరణ్, శ్రీదేవి, ఉదయ్, సరస్వతి అమ్మ విజేత, సుబ్బమ్మ , కనకదుర్గ , అంకురమ్మ తదితరులు పాల్గొన్నారు.







# బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మిస్తాయి.. మాకు ఇగోలు లేవు: కోల్‌కతాలో నారా లోకేశ్

సర్వీస్ అనే మూడు ప్రధాన సూత్రాలను ప్రత్యేకతలుగా చేసుకుని ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందని, ఈ అభివృద్ధి ప్రయాణంలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కోల్‌కతాలోని ఐటీసీ సోనార్ హోటల్‌లో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 'ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలు' అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో లోకేశ్ తన ప్రసంగంతో పెట్టుబడిదారులను ఆకట్టుకున్నారు.

బెంగాల్ స్ఫూర్తి.. రాష్ట్రాల మధ్య పోటీ అవసరం

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "ఈ రోజు బెంగాల్ ఏది ఆలోచిస్తుందో, రేపు భారత్ అదే ఆలోచిస్తుందని చిన్నప్పటి నుంచి వింటూ పెరిగాను. భారతదేశ మేధో, సాంస్కృతిక, ఆర్థిక ప్రయాణానికి కోల్‌కతాయే రాజధానిగా నేను భావిస్తాను. బలమైన బెంగాల్ అంటే బలమైన భారతదేశం అని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని అన్నారు.

అంతకుముందు రోజు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రితో సమావేశమైన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, అభివృద్ధి పట్ల ఆమె అంకితభావం తనకు స్ఫూర్తినిచ్చిందన్నారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉంటేనే దేశం పురోగమిస్తుందని, అదే సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుని తమ బలాలను పెంచుకోవాలని అభిప్రాయపడ్డారు. భూమి అనేది భారతీయులకు భావోద్వేగంతో కూడిన అంశమైనప్పటికీ, అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతులను ఎలా ఒప్పించగలిగామో పశ్చిమబెంగాల్ సీఎంకు వివరించినట్లు తెలిపారు.

ఏపీ పెట్టుబడుల గమ్యస్థానం.. మూడు 'ఎస్' ల మంత్రం

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం స్థిరత్వంతో ముందుకు సాగుతోందని, ఆయన అమలు చేస్తున్న సంస్కరణలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉందని లోకేశ్ స్పష్టం చేశారు. దేశానికి వస్తున్న మొత్తం పెట్టుబడులలో 25 శాతం ఏపీకే వస్తున్నాయని గుర్తుచేశారు. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ విజయానికి మూడు 'ఎస్'లే (ఎస్‌ఎస్‌ఎస్) కారణమని వివరించారు. మొదటిది 'స్పీడ్' (వేగం) అని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దశను దాటి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అమలు చేస్తున్నామని తెలిపారు. 13 నెలల్లోనే గూగుల్ వంటి అతిపెద్ద విదేశీ పెట్టుబడిని సాధించడం, ఒకే జూమ్ కాల్‌తో ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును ఖరారు చేయడం, పుట్టపర్తిలో 37 రోజుల్లో 600 ఎకరాలు సేకరించి శంకుస్థాపన చేయడం తమ వేగానికి నిదర్శనమన్నారు.

రెండోది 'స్టెబిలిటీ' (స్థిరత్వం) అని, విధానాల్లో స్థిరత్వాన్ని కొనసాగిస్తూ పారిశ్రామికవేత్తలకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. మూడోది 'సర్వీస్' (సేవ) అని, ప్రభుత్వాలను నియంత్రణ సంస్థలుగా కాకుండా సేవలందించే భాగస్వాములుగా తాము భావిస్తామన్నారు. "కస్టమర్ ఈజ్ గాడ్ అనే మార్వాడీల స్ఫూర్తితో మీకు సేవ చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మీరు మా కస్టమర్లు" అని పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి అన్నారు.

మాకు ఎలాంటి ఇగోలు లేవు

2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని లోకేశ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ట్రాక్ రికార్డు, ఆయన దార్శనికతతో ఇది సాధ్యమవుతుందన్నారు. జులైలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నామని, మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ నిర్మిస్తామని ప్రకటించారు. ఏపీలో యువశక్తితో కూడిన కొత్త కేబినెట్ ఉందని, తామంతా ఎలాంటి ఇగోలు లేకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం కసితో పనిచేస్తున్నామని అన్నారు. "నేను మీకు కేవలం ఒక వాట్సాప్ దూరంలోనే ఉన్నాను. మీ ప్రాజెక్టును మా ప్రాజెక్టుగా భావించి పూర్తిచేస్తాం. మనమంతా కలిసి పనిచేసి, బలమైన రాష్ట్రాల ద్వారా బలమైన భారతదేశాన్ని నిర్మిద్దాం" అని లోకేశ్ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఐసీసీ ప్రెసిడెంట్ బ్రిజ్ భూషణ్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు కేశవ్ భజంక, ఇతర ప్రముఖ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం

శ్రీకాకుళం, జూన్ 19 : కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఈ రెండేళ్లలో సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామన్నారు. మిగిలిన సంక్షేమ కార్యక్రమాలు దశలవారీగా పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. శుక్రవారం శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో 'కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి' కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. శ్రీకాకుళం జిల్లాకు మణి హారమైన మూలపేట పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకు సాగుతుందని అన్నారు. నేరడి బ్యారేజ్ అంతర్రాష్ట్ర వివాద పరిష్కారానికి కేంద్రంతో చర్చించి గెజిట్ నోటిఫికేషన్ సాధించామని వివరించారు.

జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయటానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని చెప్పారు. అందువల్ల దేశంలో వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయని తెలిపారు. దీంతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

# జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ ప్రారంభోత్సవం.. పార్టీ జెండా ఆవిష్కరించిన పవన్

పార్టీకి బలం పెంచేందుకు త్వరలోనే తానే స్వయంగా తెలంగాణవ్యాప్తంగా పర్యటిస్తానని ఆయన ప్రకటించారు. ఈ క్రమంలోనే గ్రేటర్ ఎన్నికలను ఒక సవాల్‌గా తీసుకుని క్యాడర్‌ను సమాయత్తం చేసేందుకు ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

సంస్థాగత నిర్మాణం – చేరికలపై ఫోకస్

హైదరాబాద్‌లో ఇప్పటికే జనసేన పార్టీకి కార్యాలయం ఉన్నప్పటికీ.. తెలంగాణలో పార్టీ ఉనికిని మరింత బలంగా చాటేందుకు ఈ కొత్త ఆఫీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో పార్టీ చేరికలను ప్రోత్సహించేందుకు వీలుగా త్వరలోనే ఒక ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యాలయం కేంద్రంగానే తెలంగాణలో సంస్థాగత నిర్మాణం, కమిటీల ఏర్పాటు, ఇతర రాజకీయ వ్యూహాలపై జనసేన నాయకత్వం దృష్టి సారించనుంది. ఇటీవలి కాలంలో పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం, ఢిల్లీ వేదికగా జరిగిన 'సేన ప్రస్థానం' కార్యక్రమంలో తెలంగాణ రాజకీయాల గురించి ప్రస్తావించడం, అలాగే హనుమకొండలో తన అభిమాని నిరంజన్‌ను కలవడం వంటి వరుస పరిణామాలు జనసైనికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయ ఉత్సాహంతో తెలంగాణలోనూ జనసేనను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టాలని పవన్ భావిస్తున్నారు. ఈ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంతో తెలంగాణ రాజకీయాల్లో జనసేన తన తదుపరి పొలిటికల్ రోడ్ మ్యాప్‌ను ఎలా సిద్ధం చేసుకోబోతోందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# రాహుల్ పీఎం, రేవంత్ మరోసారి సీఎం కావడం ఖాయం

జూన్ 19 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన బర్త్‌డే సెలబ్రేషన్స్‌లో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ కేక్ కట్ చేసిన కడియం.. దేశ, రాష్ట్ర రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో దేశానికి రాహుల్ గాంధీ పీఎం కావడం, ఇటు తెలంగాణలో రేవంత్ రెడ్డి మరోసారి సీఎం కావడం వంద శాతం పక్కా అని కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలంతా రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

"తెలంగాణలో మాకు ఇక ఎదురే లేదు, తిరుగే లేదు అన్నట్లు అహంకారంతో వ్యవహరించిన కేసీఆర్‌కు రాష్ట్ర ప్రజలు ఎలాంటి గుణపాఠం చెప్పారో మనమంతా చూశాం. రానున్న రోజుల్లో కేంద్రంలోని బీజేపీ, మోదీ ప్రభుత్వానికి కూడా దేశ ప్రజలు అదే రీతిలో బుద్ధి చెప్పడం ఖాయం" అని అన్నారు. దేశంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను రాహుల్ గాంధీ ఒంటరిగా ఎండగడుతున్నారని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు, అణగారిన వర్గాల బాధితులకు అండగా ఉంటూ పార్లమెంట్‌లో రాహుల్ గళం విప్పుతున్నారని ప్రశంసించారు.

# రామమందిరంలో ఏం జరుగుతోంది?.. నిర్వహణపై మిశ్రా సంచలన వ్యాఖ్యలు

జూన్ 19 : దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన అయోధ్య రామమందిరం ఇప్పుడు విరాళాల వివాదంతో వార్తల్లో నిలిచింది. ఈ వ్యవహారం రాజకీయ దుమారానికి దారి తీస్తుండగా తాజాగా రామమందిర నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారితీశాయి. మందిర నిర్వహణ వ్యవస్థలో తీవ్రమైన లోపాలున్నాయని, మొత్తం యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని 'ఇండియా టుడే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నృపేంద్ర అభిప్రాయపడ్డారు. అనుభవం ఉన్న నిపుణుల చేతుల్లో నిర్వహణ బాధ్యతలు ఉండాలని సూచించారు. విరాళాల లెక్కల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ఆలయ ఉద్యోగి ఇంటి నుంచి నగదు స్వాధీనం కావడం కలకలం రేపింది. అనంతరం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. విరాళాల రిజిస్టర్లు, భద్రతా రికార్డులు, సీసీటీవీ ఫుటేజీలను అధికారులు పరిశీలిస్తున్నారు. అయితే 'శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్'ఈ ఆరోపణలను ఖండించింది. తమ ఖాతాలు సక్రమంగా ఉన్నాయని, ఎలాంటి అవకతవకలు గుర్తించలేదని ట్రస్ట్ చెబుతోంది. ఈ వివాదం తనను వ్యక్తిగతంగా చాలా బాధించిందని నృపేంద్ర మిశ్రా తెలిపారు. ముఖ్యంగా రామమందిర నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న సమయంలో ఇలాంటి ఆరోపణలు రావడం విచారకరమన్నారు. ప్రస్తుతం ఆలయ నిర్వహణలో ఎక్కువ మంది స్వచ్ఛంద సేవకులే పనిచేస్తున్నారని నృపేంద్ర తెలిపారు.

కానీ ఎవరి బాధ్యత ఏంటో స్పష్టంగా రాతపూర్వక ఆదేశాలు లేవని, పని విభజన కూడా సక్రమంగా జరగడం లేదని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో దాదాపు 1,500 మంది వివిధ పనుల్లో పాల్గొంటున్నారని, ఇంత పెద్ద వ్యవస్థను కేవలం అనధికారిక పద్ధతుల్లో నడపడం సరైన విధానం కాదన్నారు. భక్తుల విరాళాల నిర్వహణకు ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని కూడా వెల్లడించారు. 2023 నుంచి 2025 మధ్య జారీ చేసిన పలు ఆదేశాలను తాను పరిశీలించానని చెప్పారు. విరాళాల లెక్కింపు గదిలోకి వెళ్లే సిబ్బంది ఏ దుస్తులు ధరించాలి, లోపలికి వెళ్లేటప్పుడు, బయటకు వచ్చేటప్పుడు ఎలా తనిఖీలు చేయాలి వంటి అంశాల వరకు నిబంధనలు ఉన్నాయని మిశ్రా తెలిపారు. అయితే అవి పూర్తిగా అమలు కాలేదన్న సమాచారం తనకు అందిందన్నారు. భక్తులు నగదు మాత్రమే కాదు, బంగారు ఉంగరాలు, నగల వంటి విలువైన వస్తువులను కూడా విరాళంగా సమర్పిస్తారని గుర్తుచేశారు. అలాంటి సమయంలో నగదు, నాణేలు, విలువైన లోహాల లెక్కల్లోనూ లోపాలు జరిగినట్లు తనకు అనిపిస్తోందన్నారు. అసలు సమస్య కేవలం లెక్కల దగ్గరే లేదని, పర్యవేక్షణ వ్యవస్థ కూడా బలహీనంగా ఉందని మిశ్రా వ్యాఖ్యానించారు. బ్యాంకు ప్రతినిధులు, ట్రస్ట్ ప్రతినిధులు మొత్తం ప్రక్రియను పర్యవేక్షించాల్సి ఉన్నా, అది ఆశించిన స్థాయిలో జరగలేదని తెలిపారు. విరాళాలు లెక్కించిన తర్వాత వాటిని బ్యాంకులకు తరలించే దశలో కూడా తగిన పర్యవేక్షణ లేదన్నారు. ఎక్కడో ఓచోట పర్యవేక్షణలో లోపం జరిగిందని అభిప్రాయపడ్డారు. నిజాయతీతో పాటు కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని, ఈ రెండు అంశాల్లోనూ వైఫల్యం కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు.

# ఫుట్‌పాత్‌పై నడక ప్రాథమిక హక్కు: సుప్రీంకోర్టు కీలక తీర్పు

జూన్ 19 : దేశంలో పాదచారుల భద్రతకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం ఒక కీలక తీర్పును వెలువరించింది. సక్రమంగా నిర్మించి, నిర్వహించే ఫుట్‌పాత్‌లపై నడవడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మోటారు వాహనాల రాకపోకల కంటే పాదచారుల హక్కులకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ధర్మాసనం తేల్చి చెప్పింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఏ.ఎస్. చందూర్‌కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) (డి) (దేశవ్యాప్తంగా స్వేచ్ఛగా సంచరించే హక్కు), ఆర్టికల్ 21 (జీవించే హక్కు)లలో భాగంగానే ఫుట్‌పాత్‌పై నడిచే హక్కు కూడా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. గౌరవప్రదమైన జీవనానికి సురక్షితమైన ఫుట్‌పాత్‌లు అత్యవసరమని, వాటిని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జస్టిస్ నరసింహ తన తీర్పులో వివరించారు.

కర్ణాటకలో చోటుచేసుకున్న ఒక విషాద ఘటన ఈ తీర్పునకు నేపథ్యంగా నిలిచింది. పాఠశాలకు వెళుతున్న ఒక బాలుడిని లారీ ఢీకొట్టడంతో అతడు మరణించాడు. ఆ ప్రాంతంలో సరైన ఫుట్‌పాత్ లేకపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తేలింది. ఈ కేసులో బాధితుడి కుటుంబానికి చెల్లించాల్సిన పరిహారాన్ని సుప్రీంకోర్టు రూ.11.44 లక్షలకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. దేశంలోని నగరాల్లో ఫుట్‌పాత్‌లు సక్రమంగా లేకపోవడం, ఆక్రమణలకు గురికావడం లేదా పూర్తిగా అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను కోర్టు ప్రస్తావించింది. దీనిని ఒక నాగరికతా సమస్యగా న్యాయస్థానం అభివర్ణించింది. రహదారులు ఉన్న ప్రతిచోటా ఫుట్‌పాత్‌లను నిర్మించి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, పంచాయతీలదేనని గుర్తు చేసింది. పాదచారుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని సూచించింది. ఈ చారిత్రాత్మక తీర్పు భవిష్యత్తులో పట్టణ ప్రణాళిక విధానాలపై గణనీయమైన ప్రభావం చూపుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# చీలిక దిశగా శరద్‌పవార్ ఎన్సీపీ!

రోజుల్లో మహారాష్ట్రలో కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అయితే, ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్న విషయాన్ని శరద్ పవార్ వర్గానికి చెందిన ఎంపీలు ఎవరూ ఇంతవరకూ ధ్రువీకరించలేదు.

లోక్‌సభలో ఎన్సీపీ–ఎస్పీకి 8 మంది ఎంపీలు ఉండగా, రాజ్యసభలో ఒక ఎంపీ ఉన్నారు. పార్లమెంటరీ పార్టీలో చీలక జరగాలన్నా, అనర్హత వేటు నుంచి తప్పించుకోవాలన్నా పార్టీకి చెందిన మూడింట రెండు వంతుల మంది ఎంపీలు జతకట్టవలసి ఉంటుంది. చట్టబద్ధంగా విడిపోవాలంటే లోక్‌సభలో ఆరుగురు ఎంపీలు ఒకేతాటిపైకి రావాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్సీ ఎస్పీ ఎంపీలుగా సుప్రియా సూలే, అమోల్ కొల్హే, భజరంగ్ సోనావనే, నీలేశ్ లంకే, సురేష్ మెహత్రే, అమర్ కలే, భాస్కర్ భాగరె, ధైర్యషీల్ మొహితే పాటిల్ ఉన్నారు.

# దేశం గర్వించదగ్గ నాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు

- కొనియాడిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా
- నిమ్మనపల్లి కూడలిలో అట్టహాసంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ
- భారీగా తరలివచ్చిన తెలుగుదేశం శ్రేణులు




మదనపల్లె (ప్రజా సీమ) : స్వర్గీయ నందమూరి తారక రామారావు దేశం గర్వించదగ్గ నేత అని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం మదనపల్లె ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నాదెళ్ల రమేష్,వైస్ ఛైర్మన్ ఆర్.జె వెంకటేష్,ట్రెజరర్ గంగారపు నవీన్ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై అన్నగారి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ అటు రాజకీయాల్లో,ఇటు సినీ చరిత్రలో ఎన్టీఆర్ ఒక వెలుగు వెలిగారన్నారు.నాడు నిరుపేదల శ్రేయస్సు కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజారంజక పాలన అందించారన్నారు. పాలనలో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. అటువంటి మహానీయుడి విగ్రహాన్ని నిమ్మనపల్లి కూడలిలో ఏర్పాటు చేయడం ఓ చారిత్రాత్మక అధ్యాయమని అన్నారు.అనంతరం సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతాన్ని స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.ముఖ్యమంత్రిగా అనేక పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారని,అదేవిధంగా అనేక తెలుగు సినిమాలలో అద్భుతమైన పాత్రలు పోషించి ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నారన్నారు.ముఖ్యంగా పౌరాణిక చిత్రాలలో ఆయన రాముడు,కృష్ణుడు, దుర్యోధనుడు,కర్ణుడు వంటి పాత్రలతో రక్తికట్టించారన్నారు.ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఓ వెలుగు వెలుగుతోందన్నారు.పట్టణంలోని ప్రధానమైన నిమ్మనపల్లి కూడలిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం గర్వంగా ఉందన్నారు.ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఇందులో భాగంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ ఎన్టీఆర్,ఎన్టీఆర్ అమర్ రహే అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో రాటకొండ గుర్రప్ప నాయుడు,టౌన్ బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,ఎన్.ఎల్.వి రఘు,రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ఆర్టీసీ 1,2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆవ్ శీనా),గంగారపు రామ్మూర్తి నాయుడు,కంచర్ల శ్రీనివాసులు నాయుడు,గంగారపు గౌతమ్ రెడ్డి,ఎస్.ఎం.రఫీ,రాటకొండ మధుబాబు,టిడిపి పట్టణ అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ తేజ్,గుత్తికొండ త్యాగరాజు,జనసేన దారం అనిత,రాటకొండ భారతి,తలారి రాధ,పులి మహాలక్ష్మి,శ్రీరామ నాగమణి,బైగారి భారతి నాయుడు,శ్యామల రాయల్,సాథిరి నాగరాణి,జంగాల వెంకటరమణ, రామిశెట్టి నీలకంఠ,నందకుమార్,రామిశెట్టి కృష్ణ (కమలామ్రి),బాబు నాయుడు,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,బీదం గురునాథ్ యాదవ్,జెసిబి వేణు,గండికోట గణేష్ బాబు,మండిపల్లి మధుసూదన్ రెడ్డి,మాకినేని చంద్రశేఖర్,జీ.వి.నాయుడు,సీతక యుగంధర్,బోనాసి జాన్ బాబు,కంచర్ల మల్లికార్జున నాయుడు,దుబ్బిగాళ్ల భాస్కర్,కాశీ శ్రీరామ్ వాల్మీకి,మల్లెం ప్రకాష్ నాయుడు,ప్రభాకర్ పసుపులేటి శ్రీనివాసులు,నయాజ్,బండి పవన్ కుమార్,రామిశెట్టి రెడ్డి కేశవ,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. అనంతరం టిడిపి కార్యకర్తలు,ప్రజలకు పెద్దఎత్తున అన్నవితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# భవిష్యత్తు భారతదేశ ప్రధాని రాహుల్ గాంధీ

- కాంగ్రెస్ నాయకులు సింగం రామకృష్ణారెడ్డి,ఎస్.కె బాషాలు ప్రశంసలు
- అట్టహాసంగా కాంగ్రెస్ అగ్రనేత జన్మదిన వేడుకలు




మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె పట్టణంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడురాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.స్థానిక అగర్త వీధి నందుగల మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె బాషా కార్యాలయం నందు ఏర్పాటు చేసిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి,యువజన కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కొండుపల్లి ఆనంద్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షులు రవితో పాటు పలువురు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అక్కడకు చేరుకున్న పార్టీ అభిమానులకు,కార్యకర్తలకు కేకును పంచిపెట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కె.బాషా మాట్లాడుతూ 2029లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు.దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తు ప్రధాని 2029 సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని,రాహుల్ గాంధీ దేశ ప్రధాని కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.ప్రతి ఒక్క కార్యకర్త,నాయకుడు నూతన ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సింగం రామక్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ ?రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉంటుందన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలపై ఆయన చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన నిర్వహించిన భారత జోడోయాత్రలో దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు.రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు.ఆనంద్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ,యువతకు అవకాశాల కల్పన,సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని,ప్రజా సంక్షేమమవే పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో వసీం,అక్తర్,నాసిర్, బావాజాన్, మహమ్మద్ ఖాన్,శాన్వాజ్ కమల్ సాబ్,ముజీబ్ తోపాటు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ఉండేందుకే ప్రజాదర్బార్

-ప్రజాదర్బార్ లో వినుతలు స్వీకరించిన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు





రాజంపేట( ప్రజా సీమ):ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలపై నేరుగా చమర్తి జగన్ మోహన్ రాజు వినుతులను స్వీకరించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా టీ వినేందుకు,వెంటనే పరిష్కార దిశగా చర్యలు చేపట్టేందుకు ఈ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ,అభివృద్ధి,సంక్షేమాలను రెండు కళ్ళుగా భావించి సమన్వయంతో పాలన సాగిస్తున్నామని చమర్తి తెలియజేశారు.అంతకుముందు భూ సమస్యలు, వీటితో పాటు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు,సామాజిక పెన్షన్లు,ఇండ్ల స్థలాలు,తాగునీటి ఇబ్బందులు తదితర అంశాలపై వినతులు అందాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంగల్ రాయుడు , మాజీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఈడిమడకల కుమార్ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు , సినియర్ నాయకులు దాసరికళాధర్,యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ,మలిశెట్టి సుబ్బారాయుడు,సాతపల్లె జడ శివకుమార్, చినేపల్లి హరీష్ కుమార్ పలువురు పార్టీ ముఖ్య నాయకులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మస్జిద్ - ఏ - ఫిర్దౌస్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న నిస్సార్ అహ్మద్

- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అంశంపై ముస్లింలకు అవగాహన




మదనపల్లె (ప్రజా సీమ) : శుక్రవారం పవిత్రతకు,ముస్లింల మత ప్రార్థనలకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజు కావడంతో మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మదనపల్లె టౌన్ సైదాపేట మస్జిద్ - ఏ - ఫిర్దౌస్ లో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.స్థానిక ముస్లింల ఆహ్వానం మేరకు సైదాపేట మస్జిద్ - ఏ - ఫిర్దౌస్ లో ప్రత్యేక ప్రార్థనలలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మసీదులో ప్రార్థనలు చేయడానికి విచ్చేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.స్థానిక ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు.అనంతరం సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పైన అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ ఓటుహక్కు కలిగి వుండాలని,ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమంలో ఓటర్ల అందరూ సరైన అవగాహనతో బిఎల్ఓలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.సర్ పైన ఎలాంటి అనుమానాలు ఉన్నా అవెన్యూ రోడ్డులోని వైయస్సార్ సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్ రూంలో సర్ కు సహకారం అందించడానికి టీం ఏర్పాటు చేయడం జరిగిందని,సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మదుతోపాటు నూర్-ఎ-ఆజామ్,షఫివుల్లా,ముతవల్లె ఖాజా,అబిద్,ఎన్.నవాజ్, తాజ్,సమద్ భాయ్,సత్తార్ భాయ్,జైనుద్దీన్,హబీబ్,సోహైల్, ఇలియాస్,చాంద్ బాషా,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు భరోసా అందించడమే ప్రభుత్వ లక్ష్యం

-సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్





రాజంపేట(ప్రజా సీమ):పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అనారోగ్య కారణాలతో 26 మంది దరఖాస్తు చేసుకోగా మంజూరైన 31,69,692 రూపాయల చెక్కులను బాధితులకు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు అందజేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు . పేద ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.అంతకుముందు ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు లకు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంగల్ రాయుడు , మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు , మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు , సినియర్ నాయకులు దాసరి కళాధర్,యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ,మలిశెట్టి సుబ్బారాయుడు, సాతపల్లె జడ శివకుమార్, చినేపల్లి హరీష్ కుమార్ పలువురు పార్టీ ముఖ్య నాయకులు , తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ రంగాన్ని ప్రైవేటీకరణ వెంటనే రద్దు చేయాలి








రాజంపేట (ప్రజా సీమ): రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ రంగాన్ని ప్రైవేటీకరణకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రజా ప్రతినిధులకు అందరు కూడా ఇవ్వడం జరిగింది. ఈరోజు రాజంపేట టిడిపి ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు గారికి రాజంపేటలోని మున్సిపాలిటీ కార్మికులు సిఐటి నాయకులు వినత వత్రం ఇవ్వడం జరిగినది.ప్రస్తుతం చేసిన కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని వాళ్ళకి రావాల్సినటువంటి బెనిఫిట్స్ ఇవ్వాలని ఇవన్నీ అమలు చేయాలని పలుసార్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ గారిని కలిసి ఇవ్వడం జరిగినది.వీటి పైన హామీ ఇవ్వకుండా ప్రైవేట్ చేయాలని ప్రభుత్వం నిర్మించడం దుర్మార్గమన్నారు ఈరోజు కార్మికులు గత 20 సంవత్సరాల నుండి ఎంతో కష్టపడి తమ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం కాపాడుకుంటూ వాళ్ళ ప్రాణాలను గాలి వదిలేసి ఇట్లా చాకిరి చేస్తామంటే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు వెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మున్సిపల్ రంగాన్ని నడపాలని డిమాండ్ చేశారు. ఈరోజు రాజంపేట మున్సిపల్ కమిషనర్ లక్ష్మీనారాయణ గారికి కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పివి రమణ సిహెచ్ బాబయ్య ప్రసాదు ఎంవి రమణ గోవర్ధన్ త్రిపాలు తదిరు పాల్గొన్నారు

# కూటమి అంటే అభివృద్ధి- అభివృద్ధి అంటే కూటమి

## -టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారం మోహన్ రెడ్డి











సిద్ధవటం (ప్రజా సీమ )రెండేళ్ల కూటమి పాలన ఆత్మకూరు నియోజకవర్గంలో జరిగిన సభలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గం పరిశీలకులు, శనివారపు మోహన్ రెడ్డి, పాల్గొని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ఆనం రామనారాయణరెడ్డి గారితో అభివృద్ధిపై పలు విషయాలు గురించి చర్చించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల కూటమి పాలన - నిండైన అభివృద్ధికి చిరునామాన్ని ఆయన అన్నారు రాష్ట్రంలో కూటమి అంటే అభివృద్ధి - అభివృద్ధి అంటే కూటమి పాలన రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తూ రాష్ట్రంలో ప్రజలు సుపరిపాలనలో ఉన్నారని ఆయన అన్నారు రాష్ట్రంలో ప్రజా పాలనతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని ఆయన అన్నారు ఆత్మకూరు నియోజకవర్గం లోని ఏడు మండలాల మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జిలతో బూత్ యూనిట్ ఇన్చార్జీలతో చర్చించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్) పై ఎంత శాతం మ్యాపింగ్ జరిగిందని వివరాలను అడిగి తెలుసుకున్నారు అలాగే ఆత్మకూరులో జరిగిన రెండేళ్ల సుపరిపాలన సభ విజయవంతమైందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు , టిడిపి యువ నాయకులు తుర్ర ప్రతాప్ నాయుడు, ఆత్మకూరు నియోజవర్గ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కర్నూలు రేంజ్‌లో 17 మంది ఇన్స్పెక్టర్ల బదిలీలు

## -కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ

కడప, జూన్ 19 (ప్రజా సీమ): కర్నూలు రేంజ్ పరిధిలోని కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన 17 మంది సివిల్ ఇన్‌స్పెక్టర్లను పరిపాలనా కారణాల దృష్ట్యా బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. కర్నూలు రేంజ్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు సిఫారసుల మేరకు ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బదిలీ అయిన అధికారుల్లో జె.రమేష్ కుమార్‌ను కర్నూలు జిల్లా సీసీఎస్-3 నుంచి నంద్యాల జిల్లా ఎస్సీ/ఎస్టీ సెల్‌కు, ఎస్కే ఇస్మాయిల్‌ను వీఆర్ నుంచి కర్నూలు జిల్లా సీసీఎస్-3కు, బి.వి. శివప్రసాద్ రెడ్డిని వీఆర్ నుంచి నంద్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు, ఎ.చాన్ బాషాను నంద్యాల ట్రాఫిక్ పీఎస్ నుంచి సీసీఎస్-2 నంద్యాలకు, కె.రమేష్‌ను సీసీఎస్-2 నంద్యాల నుంచి డీసీఆర్‌బీ నంద్యాలకు, ఎం.శివన్నను వీఆర్ వైఎస్సార్ కడప జిల్లా నుంచి సీసీఎస్-1 వైఎస్సార్ కడప జిల్లాకు బదిలీ చేశారు. అలాగే ఎన్.భాస్కర్‌ను వీఆర్ నుంచి ప్రొద్దుటూరు ట్రాఫిక్ యూపీఎస్‌కు, ఎ.సురేష్ రెడ్డిని ప్రొద్దుటూరు ట్రాఫిక్ యూపీఎస్ నుంచి టి.సుండుపల్లి సర్కిల్‌కు, కె.రాజా రమేష్‌ను టి.సుండుపల్లి సర్కిల్ నుంచి అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా అండ్ సైబర్ క్రైమ్ సెల్‌కు, టి.రెడ్డప్పను వీఆర్ నుంచి డీఎస్‌బీ-1 వైఎస్సార్ కడప జిల్లాకు, జి.ఇదూర్ బాషాను డీఎస్‌బీ-2 నుంచి ఏహెచ్‌టీయూకు, డి.భాస్కర్ రెడ్డిని ఏహెచ్‌టీయూ నుంచి డీఎస్‌బీ-2కు బదిలీ చేశారు.ఇక యు.సదా శివయ్యను డీఎస్‌బీ-1 వైఎస్సార్ కడప జిల్లా నుంచి డీఎస్‌బీ-1 అన్నమయ్య జిల్లాకు, వి.శివ ప్రసాద్‌ను వీఆర్ అన్నమయ్య జిల్లా నుంచి డీఎస్‌బీ-3 అన్నమయ్య జిల్లాకు, ఎన్.శేఖర్‌ను వీఆర్ నుంచి రాయచోటి ట్రాఫిక్ యూపీఎస్‌కు, ఎం.తిమ్మారెడ్డిని వీఆర్ కర్నూలు జిల్లా నుంచి కడప-1 టౌన్ పోలీస్ స్టేషన్‌కు, వి.చిన్న పెద్దయ్యను కడప-1 టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి చిత్తూరు జిల్లాలోని వీఆర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీలు పోలీసు శాఖలో పరిపాలనా పునర్వ్యవస్థీకరణలో భాగంగా చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రతీ కార్యకర్త చేపట్టాలి
















రాజంపేట(ప్రజా సీమ)రాజంపేటలో ని జిఎంసి కళ్యాణమండపం నందు ఎస్ ఐ ఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 కార్యక్రమము బి ఎల్ ఎ 1 నరేంద్ర కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి కడప జిల్లా అధ్యక్షులు జంగిటి సుబ్బారెడ్డి, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోత రమేష్ నాయుడు, ఎస్ ఐ ఆర్ కార్యక్రమం రాయలసీమ ఇంచార్జ్ జల్లి మధుసూదన్, రాష్ట్ర అధికార ప్రతినిధి శశిభూషణ్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం బి ఎల్ ఏ 2 మరియు టోలి సభ్యులు బూతు స్థాయి నాయకులు అందరూ కూడా చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనిచేయాలని, ప్రతి పోలింగ్ బూత్ లో కూడా నిజమైన భారతీయ పౌరులకు ఓటు హక్కు కలిగేటట్టు, పౌరులు కాని వారికి, చనిపోయిన వారికి, రెండు చోట్ల ఓటు ఉన్నవారికి, ఒకే ఇంట్లో అధిక ఓట్లు ఉన్న వారిని గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి తొలగించే విధంగా ప్రయత్నం చేయాలని, అలాగే నిజమైన ఓటర్లకు న్యాయం జరిగే విధంగా వ్యవహరించాలని, ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో ఓటరు తో అనుబంధం ఏర్పర ఏర్పరుచుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు స్థానిక నాయకులు మహేష్ రాజు వెంకట్ రెడ్డి నాగేశ్వరరావు కృష్ణ హిమగిరి షబ్బీర్ పూర్వ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఉత్తమ గ్రంథాలయ అధికారిగా ఎంపికైన చంద్రశేఖర్ నాయక్

## - ఘనంగా సన్మానించిన చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి



మదనపల్లె (ప్రజా సీమ) : తంబళ్లపల్లె నియోజకవర్గం,కురబలకోట గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయక్ ఉత్తమ గ్రంథాల అధికారిగా ఎంపికయ్యారు.2026లో వేసవి విజ్ఞాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఈ గౌరవం లభించింది.ఈ నేపథ్యంలో శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్.ఎస్ శర్మ చేతుల మీదుగా ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించారు.అలాగే ఉత్తమ గ్రంథాలయ అధికారిగా అందించిన సేవలకు గాను ప్రశంసా పత్రము,జ్ఞాపికను అందజేశారు.ఈ ఏడాది ఏప్రిల్ 28 నుంచి జూన్ 6 వరకు నిర్వహించిన వేసవి శిక్షణ తరగతుల్లో విద్యార్థులకు వివిధ రంగాలలో సంపూర్ణ శిక్షణను రిసోర్స్ పర్సన్ ద్వారా ఇప్పించడం జరిగింది.అలాగే వివిధ విభాగాల్లో వేసవి శిక్షణా తరగతులను సమర్థవంతంగా నిర్వహించినందుకుగాను రాష్ట్ర గ్రంథాలయ శాఖ ద్వారా ఉత్తమ గ్రంథాలయ అధికారిగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ ఉత్తమ గ్రంథాలయ అధికారిగా ప్రశంసా పత్రం అందుకోవడం గర్వంగా ఉందన్నారు.ఇది తన బాధ్యతను మరింత పెంచిందని,ఇదే స్ఫూర్తితో పనిచేసి కురబలకోట గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఉత్తమ గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్ నాయక్ ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ప్రశంస పత్రాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

నేటిపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక


# శ్రీశైలం బోర్డు చైర్మన్ ను కలిసిన సిద్ధవటం బిజెపి నాయకులు

## -సిద్ధవటం బిజెపి మండల అధ్యక్షులు మంగేరి సుబ్రహ్మణ్యం



సిద్ధవటం( ప్రజా సీమ) రాజంపేటలోని శ్రీశైలం బోర్డు చైర్మన్ శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు స్వగృహంలో సిద్ధవటం బి.జె.పి మండల అధ్యక్షుడు శ్రీ మంగేరి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన మండల బి.జె.పి సీనియర్ నాయకులు కలవడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా సిద్ధవటం మండలంలోని జ్యోతి సిద్దేశ్వర ఆలయం అభివృద్ధికి చేయవలసిన పనులను వారికి విన్నవించడం జరిగింది. ఇదే విధంగా సిద్ధవటం లోని పెన్నా నది ఒడ్డున ఉన్నటువంటి శివాలయం అభివృద్ధికి తీసుకోవలసిన కొన్ని ప్రణాళికలు, సూచనలు ఇవ్వడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన చైర్మన్ గారు తప్పక బోర్డు సమావేశంలో చర్చించి ఈ దేవాలయాల అభివృద్ధికి సహాయం చేస్తామని తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా జ్యోతి సిద్దేశ్వర ఆలయం ప్రాంగణానికి ప్రహరీ గోడ, ఆలయ గోపురం అభివృద్ధికి నిధులు ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్ధవటం బిజెపి సీనియర్ నాయకులు శ్రీ కాకర్ల భాస్కర్ రెడ్డి గారు, జ్యోతి రాజా రెడ్డి గారు, మాధవరం ఆనందం మోహన్ రావు గారు, రాజేంద్ర ప్రసాద్ గారు, జంగాలపల్లి ముసలి బాలకృష్ణ రెడ్డి గారు, బత్తల శ్రీధర్ గారు, కమ్మపాలెం కాశి, దిగువ పేట శ్రీనివాసులు మొదలగు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టకి తరలిరండి

## - భక్తులు,ప్రజలు పెద్దసంఖ్యలో హాజరుకావాలి
## - సాతిరి నాగరాణి,శ్యామల రాయల్ పిలుపు



మదనపల్లె (ప్రజా సీమ) : నిమ్మనపల్లి మండలం,చింతపర్తి రోడ్డు బహుదా నది పక్కన ఓం శివ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఈనెల 25వ తేదీన గురువారం ఘనంగా జరగనున్నదని ధర్మరక్షణ మదనపల్లె నియోజకవర్గం అధ్యక్షురాలు సాతిరి నాగరాణి,స్త్రీ విభాగ అధ్యక్షురాలు శ్యామల రాయల్ తెలిపారు.శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమ్మనపల్లి శివ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులందరూ ఆహ్వానితులేనని,కావున స్వామివారిని దర్శించుకుని,తీర్థ ప్రసాదాలు స్వీకరించి కృపాకటాక్షానికి పాత్రులు కావాలని కోరారు.ఇందులో భాగంగా 24వ తేదీ రాత్రి గోపూజ,గణపతి పూజ,మహా మంగళహారతి,తీర్థ ప్రసాదాల పంపిణీ,భజన కార్యక్రమం ఉంటుందని,25వ తేదీ ఓం శివ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట పండుగ వాతావరణంలో జరుగు తుందని,కావున భక్తాదులు స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.అంగరంగ వైభవంగా జరగనున్న అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టలో భక్తాదులు పాల్గొని అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు.

# చంద్రబాబు నాయకత్వంలో స్వర్ణయుగం

## -ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి
## -కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సభలో అభివృద్ధి కార్యక్రమాలపై వివరణ...



పీలేరు (ప్రజాసీమ) :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి స్వర్ణయుగం రానుందని, దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో నిలుస్తోందని పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పీలేరు పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించిన విజయోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగాపాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతికి శాశ్వత రాజధానిగా గుర్తింపు దక్కే దిశగా చర్యలు చేపట్టారని, విశాఖపట్నానికి రైల్వే జోన్ ఏర్పాటుకు కృషి ఫలించిందని తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు విదేశీ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తూ భారీ పెట్టుబడులు తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.అనంతపురం జిల్లాలో రక్షణ రంగానికి సంబంధించిన యుద్ధ పరికరాల తయారీ పరిశ్రమలకు శంకుస్థాపన జరిగిందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4,000 కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధి చేపట్టనున్నట్లు తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌తో పాటు తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కూడా విశేష కృషి చేశారని కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే తన సోదరుడు, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో పీలేరు నియోజకవర్గానికి పాలిటెక్నిక్ కళాశాల మంజూరైందని, జేఎన్టీయూ, సైనిక్ స్కూలు గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయడంతో పాటు పీలేరు పట్టణంలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో ముందుకు సాగుతున్నారని చెప్పారు.కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ విజయోత్సవ సభకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

# కడప పోక్సో కోర్టు సంచలన తీర్పు..

## -మైనర్ బాలికపై అసభ్య ప్రవర్తన కేసులో.. ఉపాధ్యాయుడికి 3 ఏళ్ల జైలు శిక్ష



కడప, జూన్ 19(ప్రజా సీమ): మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించి, ఆమెను వీడియోలతో బెదిరిస్తూ బ్లాక్‌మెయిల్ చేసిన కేసులో నిందితుడైన ఉపాధ్యాయుడికి కడప పోక్సో ప్రత్యేక న్యాయస్థానం మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మూడు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయస్థానం ఆదేశించింది.పోలీసుల కథనం ప్రకారం, కడప నగరానికి చెందిన ఓ మైనర్ బాలికపై అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వడిషా వెంకటేశ్వర్లు (42) కన్నేశాడు. 2023 ఏప్రిల్ 7న సాయంత్రం బాలిక తల్లి ఇంట్లో లేని సమయంలో ఆమెను మాట్లాడాలని పిలిచి, ఎవరూ లేని చోట బలవంతంగా కౌగిలించుకుని ముద్దు పెట్టుకున్నాడు. అనంతరం ఆ దృశ్యాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి, వాటిని చూపిస్తూ బాలికను పలుమార్లు బెదిరించినట్లు విచారణలో వెల్లడైంది. బాధితురాలు ఈ విషయాన్ని తన తల్లికి తెలియజేయడంతో ఆమె కడప ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ ఎన్.వి. నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం సేకరించిన సాక్ష్యాధారాలతో నిందితుడిపై అభియోగపత్రం దాఖలు చేశారు. కేసును విచారించిన కడప పోక్సో ప్రత్యేక న్యాయస్థాన న్యాయమూర్తి ఎం.ఏ. సోమశేఖర్ సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడి నేరం రుజువైనట్లు నిర్ధారించి శిక్ష విధించారు.ఈ కేసులో ప్రభుత్వ తరఫున వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొమ్మినేని వేణుగోపాల్, సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరుపరిచిన కోర్టు మానిటరింగ్ సెల్ సహాయ ఉప పరిశీలకుడు నాగేంద్ర, పోలీస్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి, అలాగే ప్రస్తుత సీఐ వి. చిన్న పెద్దయ్యలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# పండగ వాతావరణంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

## - పెద్దసంఖ్యలో హాజరైన నాయకులు,కార్యకర్తలు





మదనపల్లె (ప్రజా సీమ) : దేశాన్ని ఏక ఛత్రాధిపత్యంగా ఏలిన కాంగ్రెస్ పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడం రాహుల్ గాంధీతోనే సాధ్యమని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మీనా కుమారి,టౌన్ మైనారిటీ ప్రెసిడెంట్ మహబూబ్ పీర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 55 పుట్టిన రోజు వేడుకలు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు రెడ్డీ సాహెబ్ సూచనల మేరకు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పంచి పెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో జవసత్వాలు నింపేందుకు అగ్రనేత రాహుల్ గాంధీ కృషి చేస్తుంటే బిజెపి కుట్రలు చేసి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు.2004 నుంచి ఫుల్ టైం పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రాహుల్ గాంధీ ఎన్నో అటుపోట్లు ఎదుర్కొని ఇండియా కూటమి ఏర్పాటు చేసి 2024 ఎన్నికలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ఎన్.డి.ఏ కూటమిని సమర్థవంతంగా ఎదుర్కొని 240 సీట్లు సాధించడం ఆయన సమర్థతకు నిదర్శనమన్నారు.20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న రాహుల్ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కున్నారని వెల్లడించారు.సమర్థవంతమైన నాయకుడు రాహుల్ గాంధీ అని,2029లో ప్రధానమంత్రి కాగల అన్ని అర్హతలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మీనాకుమారి,మహబూబ్ పీర్,ముబారక్,ఖాదర్ బాషా,నాగరాజు,పాలేటి,ఈశ్వరమ్మ,మహమ్మద్,దస్తగిరి,ఫైరోజ్ బాషా,మురాషా వలి,సుల్తాన్ మోదీన్,తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలుగా బైగారి భారతి నాయుడు

## - శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే,పార్టీ నాయకులు



మదనపల్లె(ప్రజా సీమ) : మదనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలిగా బైగారి భారతి నాయుడు నియమితులయ్యారు.ఈ మేరకు పార్టీ అధిష్టానం నియామక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా శుక్రవారం పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ బైగారి భారతి కుటుంబం కొన్ని దశాబ్దాలుగా పార్టీ బలోపేతానికి విశేషమైన సేవలు అందిస్తోందన్నారు.నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తూ బైగారి కుటుంబం అందరి మన్ననలు అందుకుంటోందన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని బైగారి భారతికి నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలుగా నియమించడం శుభసూచకమన్నారు.అనంతరం బైగారి భారతి నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే మా కుటుంబానికి అంతులేని అభిమానమని,గతంలో మా నాన్న జన్నే నారాయణ నాయుడు,మామ బైగారి భాస్కర్ నాయుడు,నా భర్త బైగారి రాజా నాయుడు పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారన్నారు.ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని ప్రజల అభిమాన నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారధ్యంలో పార్టీ కార్యక్రమాల్లో నిర్విరామంగా పాల్గొంటున్నామన్నారు.తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి టిడిపి మహిళా విభాగం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో బైగారి భారతి నాయుడికి పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.

# సంగీతంపై పట్టు సాధిస్తే పుష్కలమైన అవకాశాలు

## - సంగీతంలో శిక్షణ ఇస్తున్న ఏకైక సంస్థ విజయభారతి పాఠశాల
## - కొనియాడిన ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా





మదనపల్లె (ప్రజా సీమ) : విద్యార్థులు విద్యతోపాటు సంగీతంలో సత్తాచాటాలని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. మదనపల్లి పట్టణంలో విద్యతోపాటు క్రీడలు,సంగీతంలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఏకైక విద్యాసంస్థ విజయభారతి అని ఆయన కొనియాడారు. శుక్రవారం విజయభారతి పాఠశాల నందు కెరీర్ గైడెన్స్ వర్క్ షాప్ లైవ్ పర్ఫామెన్స్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాషా,బెంగళూరుకు చెందిన ప్రముఖ ఫ్లూటిస్ట్ అర్జున్ ఎంపియన్, ఏదునందన్ నాగరాజులు హాజరయ్యారు. వారికి పాఠశాల అధినేత డాక్టర్ ఎన్. సేతు,ప్రిన్సిపల్ నిశ్చిత సేతులు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చేతులు మీదుగా అర్జున్,ఎదునందన్ నాగరాజులను శాలువాతో సన్మానించి,బహుమతి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ నేటి విద్యార్థులు విద్య పూర్తయిన తర్వాత సాఫ్ట్వేర్,వ్యాపారం,క్రీడలు వంటి వాటిని గమ్యంగా ఎంచుకుంటారు. పిల్లలు సామర్థ్యాన్ని గుర్తించి తల్లితండ్రులు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ సేతు మాట్లాడుతూ ఈ విద్య సంస్థ కు విచ్చేసిన వీరిద్దరు పేరు ప్రఖ్యాతులు గడించారని,మన కోసం ఇక్కడికి విచ్చేసి ఉచితంగా కార్యక్రమం నిర్వహించడంపై వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా నడుచుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ అజ్మతుల్లా ఖాన్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఉన్న మనం చాలా అదృష్టవంతులమని, అన్నమయ్య కీర్తనలు గురించి విద్యార్థులకు వివరించారు. విద్యలో బాగా రాణిస్తున్న ఈ పాఠశాల విద్యార్థులు సంగీతం కూడా నేర్చుకుంటే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చునని స్పష్టం చేశారు. ఏ రంగంలోనైనా రాణించాలన్న వారు శ్రద్ధ పెడితే ఖచ్చితంగా విజయం సాధిస్తారని తెలిపారు. అందుకు సరైన ప్రణాళిక రచించుకోవాలని సూచించారు. బహుజన సేన నాయకులు శ్రీచందు మాట్లాడుతూ ఏ విద్య సంస్థలో కూడా ఇటువంటి మ్యూజిక్ వేడుక జరగదని,కనీసం ఎవరు ప్రోత్సహించరని కానీ విజయబారతి విద్యా సంస్థ క్రీడలు,మ్యూజిక్,డాన్స్ వంటి వాటిని విద్యార్థుల కోసం అందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి సంగీతాన్ని జీవన విధానంలో భాగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నవీన్ చౌదరి,డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,సాయి,మనోహర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈలు దేశ ఆర్థికాభివృద్ధికి వెన్నెముకతో సమానం

## - మిట్స్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి





మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు మిట్స్ ఐ.పి.ఎఫ్.సి (మిట్స్ - ఐ.పీ.ఎఫ్.సి) ఆర్ అండ్ డి సెల్ వారు జాతీయ పరిశోధన అభివృద్ధి సంస్థ (ఎన్.ఆర్.డి.సి) మరియు ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ (రాంప్) కార్యక్రమంలో భాగంగా సాంకేతిక ఆవిష్కరణల ద్వారా ఎంఎస్ఎంఈలు,స్టార్టప్‌ల బలోపేతం - మేధోసంపత్తి హక్కులు,టెక్నాలజీ బదిలీ మరియు వాణిజ్యీకరణ అంశంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఎస్ఎంఈలు,స్టార్టప్‌లు,యువ పారిశ్రామికవేత్తలు మరియు విద్యా సంస్థలకు మేధోసంపత్తి హక్కులపై అవగాహన కల్పించడం,సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించడం,పరిశోధనా సంస్థలు మరియు పరిశ్రమల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎంఈలు దేశ ఆర్థికాభివృద్ధికి వెన్నెముకలాంటివని,సాంకేతిక పరిజ్ఞానం మరియు పరిశోధన ఫలితాల వాణిజ్యీకరణ ద్వారా వాటి అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని తెలిపారు. అన్నమయ్య జిల్లా పరిశ్రమల కేంద్రం (డిఐసి) డిప్యూటీ డైరెక్టర్ కృష్ణకిశోర్ ప్రభుత్వ పథకాలు,రాయితీలు, సబ్సిడీలు మరియు స్టార్టప్‌లకు అందుబాటులో ఉన్న సహాయక కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అన్నమయ్య జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) ప్రాజెక్టు డైరెక్టర్ నాగేశ్వరరావు గ్రామీణాభివృద్ధి,పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలను తెలియజేశారు. అనంతరం ఎన్ఆర్డీసీ ప్రతినిధులు కోటేశ్వరరావు,శ్రీ సుధా,శాంతన్‌లు మేధోసంపత్తి హక్కుల ప్రాముఖ్యత, పేటెంట్లు,ట్రేడ్‌మార్కులు, కాపీరైట్లు,టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్,లైసెన్సింగ్ మరియు వాణిజ్యీకరణ అవకాశాలపై సవివరంగా వివరించారు. ఆహార, వ్యవసాయ, ఇంజినీరింగ్, ఇంధన,ఆరోగ్య, ఎలక్ట్రానిక్స్,సముద్ర మరియు వ్యర్థాల నిర్వహణ రంగాల్లో అందుబాటులో ఉన్న స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాలను పరిశ్రమలు ఎలా వినియోగించుకోవచ్చో వివరించారు. ప్రత్యేక ఐపీ మరియు టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ క్లినిక్ ద్వారా ఎంఎస్ఎంఈలు,స్టార్టప్‌లు,యువ పారిశ్రామికవేత్తలకు పేటెంట్ దాఖలు,టెక్నాలజీ లైసెన్సింగ్ మరియు వాణిజ్యీకరణ అంశాలపై అవగాహనా కలిపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సల్లర్ డాక్టర్ సి.యువరాజ్,అసోసియేట్ డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ పి.శివయ్య,అన్నమయ్య జిల్లా పరిశ్రమల కేంద్రం (డిఐసీ) డిప్యూటీ డైరెక్టర్ కృష్ణకిశోర్,ఎన్ఆర్డీసీ ప్రతినిధులు కోటేశ్వరరావు,శ్రీ సుధా,శాంతన్,గ్రామజ్యోతి సొసైటీ వ్యవస్థాపకులు బండపల్లి సుభద్ర,బిటి కళాశాల కరస్పాండెంట్ మునిరత్నమయ్యలు మరియు సుమారు 135 మంది ఎంఎస్ఎంఈ ప్రతినిధులు,స్టార్టప్ వ్యవస్థాపకులు,ఎఫ్‌పీఓ సభ్యులు,యువ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పోలీసులచే ముమ్మర వాహన తనిఖీలు

## - నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
## - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం





మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణలో భాగంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు పోలీసులు శుక్రవారం విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. జిల్లాలోని అన్ని ముఖ్యమైన కూడళ్లు,ముఖ్య రహదారులు,అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద పోలీస్ అధికారులు,సిబ్బంది ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని,నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని వాహనదారులపై కేసులు నమోదు చేశారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించడంతోపాటు వాహనాలకు సంబంధించిన అన్నిరకాల ఒరిజినల్ పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడినా,మద్యం సేవించి వాహనాలు నడిపినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. ప్రజల భద్రత కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని,ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

# రాజంపేటలో ఆకాశం నుంచే పోలీసుల నిఘా..!





రాజంపేట (ప్రజా సీమ): రాజంపేట భద్రతకు సాంకేతిక రెక్కలు... పోలీసుల నిఘాలో ఇక డ్రోన్ కెమెరా! రాజంపేట పట్టణంలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేసేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగించే దిశగా కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. రాజంపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో డ్రోన్ కెమెరాను ఎడిషనల్ ఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఆవిష్కరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో కావటూరు ఆదినారాయణ కుమారుడు లోకేష్ పోలీసు శాఖకు డ్రోన్ కెమెరాను అందజేశారు. పోలీసు అధికారులు సూచించిన మేరకు ఈ డ్రోన్ ద్వారా పట్టణంలోని కీలక ప్రాంతాలపై నిరంతర నిఘా సాధ్యమవుతుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా వెంటనే గుర్తించి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. "ప్రజల రక్షణే మా లక్ష్యం.. సాంకేతికతతో భద్రతను మరింత బలోపేతం చేస్తున్నాం" అని పోలీసు అధికారులు పేర్కొన్నారు. డ్రోన్ కెమెరాను అందించిన లోకేష్ కుటుంబ సభ్యులకు ఎడిషనల్ ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అభినందించారు. ఇక రాజంపేటలో భద్రతకు కొత్త భరోసా...

# ఏఐటీయూసీ నియోజకవర్గ మహాసభలను జయప్రదం చేయండి.

## -ఏఐటీయూసీ యూనియన్ జనరల్ సెక్రటరీ పోకూరు మురళి



రైల్వే కోడూరు (ప్రజా సీమ) కోడూరు నియోజకవర్గంలో జూన్ 28వ తేదీన 13వ ఏఐటీయూసీ నియోజకవర్గ మహాసభ జరుగుతుంది. ఏఐటీయూసీ అనుబంధ సంఘాలుగా ఉన్నటువంటి ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్, త్రివేణి మంగంపేట ప్రైవేట్ మైనింగ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహాసభల విజయవంతం కొరకు కరపత్రం విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి మాట్లాడుతూ భారతదేశంలో 1920 అక్టోబర్ 31 న మొట్టమొదటి కార్మిక సంఘంగా ఏఐటీయూసీ ఆవిర్భవించిందని . స్వాతంత్రంకు పూర్వమే ఫ్యాక్టరీల చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాలు చట్టాలను హక్కులను ఏఐటియూసి పోరాడి సాధించింది. స్వాతంత్ర సంగ్రామంలో సంపూర్ణ స్వాతంత్రంపై నినదించి కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి స్వాతంత్ర సాధనయే ధ్యేయంగా పోరాటాలు చేసిన దేశభక్తి గల కార్మిక సంఘం ఏఐటియుసి. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ ల ను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలు చేస్తున్నారు. కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా,సమ్మె చేసే హక్కు లేకుండా, 8 గంటల పని విధానం రద్దు అయ్యే విధంగా, ఎలాంటి కార్మిక చట్టాలను కార్మికులకు లేకుండా చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది. వీటి అన్నిటి పైన ఏఐటియుసి పోరాటం చేస్తున్నది. రైల్వే కోడూరు నియోజకవర్గ మహాసభలో ఏపీఎండిసి అభివృద్ధి కొరకు ఇళ్లు భూములు ఇచ్చిన నిర్వాసిత కుటుంబంలో ఔట్సోర్సింగ్ ట్రైనింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని చనిపోయిన ఔట్సోర్సింగ్ కార్మిక కుటుంబంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని, కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వాలని త్రివేణి సంస్థలో పనిచేయు కార్మికులందరికీ జూ× వర్తింపజేయాలని తీర్మానం ప్రవేశపెడుతున్నది. మహాసభ నిర్వహణ ద్వారా కార్మిక హక్కుల రక్షణ,కార్మిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు కార్మిక వర్గాన్ని ఏఐటీయూసీ తర్ఫీదు చేస్తుందని, 13వ ఏఐటీయూసీ మహాసభ ముఖ్య ఉద్దేశం కార్మిక రంగంలోని సమస్యలను ఎత్తిచూపడానికి మరియు కార్మిక హక్కులను రక్షించడానికి ఉద్దేశించబడినది. త్రివేణి కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కొర్లకుంట వెంకటరమణ మాట్లాడుతూ ఏఐటియూసి అనుబంధ సంఘాలు మరియు ఆ సంఘంలోని సభ్యులు బాధ్యతగా మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ఇందులో దినేష్, హరి, మణికంఠ,భాను ప్రకాష్, సురేశ్ బాబు, నరసింహచారి, రసూల్, సుబ్రహ్మణ్యం, మధు,, నరసయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రణాళిక తో చదువుదాం - మంచి ఫలితాలను సాధిద్దాం





సిద్ధవటం ప్రజా సీమ :సిద్ధవటం మండల విద్యాశాఖ అధికారిని - 1 అయిన శ్రీమతి ఎస్. నాగరత్నమ్మ మాధవరం -1 గ్రామ పంచాయతీనందు పార్వతీపురం గ్రామంలోని ఎస్పీ బీవీడీ సభ ఎలిమెంటరీ అండ్ హై స్కూల్ లో చాలా గొప్ప గా , గణపతి ,మరియు సరస్వతి దేవతా మూర్తులను పుష్పాలు,తులసి, మామిడి, మారేడు పత్రం లతో పూజచేసి , కొత్తగా పాఠశాల లో చేరిన 6 వతరగతి విద్యార్థులతో భగవద్గీత శ్లోకాలను చెప్పించి , బోధనా తరగతులను ప్రారంభించి, విద్యార్థినీ , విద్యార్థుల ను ఆశీర్వదించారు, ఈ సందర్భంగా పాటశాల కరస్పాండంట్ ఉ హెడ్మాస్టర్ శ్రీ.ఎం. డి.మధుసూదన, 2025-26 సంవత్సరం ,10 వతరగతి పబ్లిక్ పరీక్షలలో శ్రీమతి నాగ రత్నమ్మ గారికి, మన పాటశాలను దత్తత ఇచ్చారు , అందుకు అనుగుణంగా మేడం గారి సలహాలు సూచనలను, మా పాటశాల విద్యార్థులు పాటించడం వలనే, సిద్ధవటం మండల స్థాయి ప్రభుత్వ పాటశాల లో అగ్రస్థానాన్ని సాధించామని తెలుపుచూ ఎం ఈ ఓ నాగరత్నమ్మ గారికి పాటశాల యాజమాన్యం,మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కార్యకర్తల కు కొండంత అండగా : మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు: వైసీపీ కార్యకర్తలకు కష్టాలలో అండగా నిలబడిన వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. కోడూరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ద్విచక్ర వాహనం ట్రాక్టర్, టీడీపీ కార్యకర్తల దాడిలో ధ్వంసం కావడంతో వాటి మరమ్మత్తుల కోసమై గత రెండు రోజుల క్రితం కోడూరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఓబులవారిపల్లి మండలం వైకోటకు చెందిన వైఎస్ఆర్సిపి సినియర్ కార్యకర్త రాంబాబు అంగవైకల్యంతో బాధపడుతూ తిరగడానికి, ఎక్కడికైనా, ప్రయాణించాలంటే ఇబ్బందిగా ఉందని మాజీ ఎమ్మెల్యే కు తెలుపగా వెంటనే స్పందించి వారికీ హోండా యాక్టివా (స్కూటీని) బహుకరించారు కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, సూరి, ఎంపీటీసీ గని (రాజా ) బండారు మల్లికార్జున, రాజారావు, వంశి, తదితరులు పాల్గొన్నారు

# వైఎస్సార్సీపీ నాయకుల కుటుంబాలను పరామర్శించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చింతల రామచంద్రారెడ్డి



పీలేరు (ప్రజాసీమ) :పీలేరు మండలంలోని కాకులారం పల్లి పంచాయతీ కొత్తపల్లికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు, రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జనరల్ సెక్రటరీ గుండ్లూరి అమర్నాథ్ రెడ్డి సోదరుడు రమేష్ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు సురేష్ రెడ్డి తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి శుక్రవారం వారి కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నాయకులు, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే సురేష్ రెడ్డి తల్లి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, అవసరమైన వైద్య సహాయం అందించాలని సూచించారు. కష్టసమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సతీష్ రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, నాయకులు భవనం వెంకటరమణారెడ్డి, మోహన్ రెడ్డి, శ్యాంప్రసాద్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, గుండ్లూరి అమర్నాథ్ రెడ్డి, చక్రీధర్, భువనేశ్వర్ రెడ్డి, షాకీర్, కాలనీ చిన్న మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ బ్యానర్లు తొలగింపు దుర్మార్గపు చర్య

## - కాంగ్రెస్ సీనియర్ నేత ఎస్.రెడ్డి సాహెబ్ ఆగ్రహం
## - జిల్లా కలెక్టర్,ఎస్పీలకు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడి



మదనపల్లె (ప్రజా సీమ) : కాంగ్రెస్ అగ్రనేత,లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పుట్టినరోజును పురస్కరించుకొని బెంగళూరు బస్టాండు,ఇందిరమ్మ కూడలిలో ఏర్పాటు చేసిన బ్యానర్లను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడం నీతిమాలిన చర్య అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని తన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యానర్లను గురువారం రాత్రి కొందరు ఉద్దేశ్యపూర్వకంగా తొలగించారని, ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మదన పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎంతగానో ఆదరిస్తారని ఆయన తెలిపారు. ఇటు వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. అటు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం,ఇటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పోరాటం చేస్తోందని గుర్తుచేశారు. ముఖ్యంగా పార్లమెంటులో రాహుల్ గాంధీ ఒంటరి చేస్తున్నారనన్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన నిందితులను శిక్షించాలని జిల్లా కలెక్టర్,ఎస్పీలకు ఫిర్యాదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సర్ కార్యక్రమంలో పాల్గొన్న రాయలసీమ జోన్ బూత్ కమిటీ కార్యదర్శి తల్లెం భరత్ కుమార్ రెడ్డి



రైల్వే కోడూరు (ప్రజా సీమ ) తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం కొత్త మంగంపేట లో 154 ,155 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న ఓటర్ మహాశయులకు డి ఆర్ యు సి సి సభ్యులు, వైసిపి రాయలసీమ జోన్ బూత్ కమిటీ కన్వీనర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి. సర్ కార్యక్రమంలో భాగంగా ఇమినేషన్ పత్రాలను బిఎల్ఎ, బిఎల్ఓ లతో కలిసి అందజేయడం జరిగింది.

# మదనపల్లెలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చారిత్రాత్మక అధ్యాయం

## - సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు
## - ఎన్టీఆర్ ట్రస్ట్ వైస్ చైర్మన్ మరియు కోశాధికారిలు స్పష్టం





మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలో ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహం లేదనే లోటు నేటితో తీరిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జె వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లె పట్టణం నిమ్మనపల్లి సర్కిల్ నందు శ్రీ నందమూరి తారక రామారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాన్ని మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. శ్రీ నందమూరి తారక రామారావు ట్రస్ట్ చైర్మనుగా నాదెళ్ల రమేష్,వైస్ చైర్మనుగా ఆర్జే వెంకటేష్,కోశాధికారిగా గంగారపు నవీన్ చౌదరిలు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పండుగ వాతావరణంలో రిబ్బన్ కట్ చేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ నిమ్మనపల్లి కూడలిలో నిలువెత్తు ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి తనవంతుగా లక్ష రూపాయలు విరాళాన్ని అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక ట్రస్టును ఏర్పాటు చేసి అందులో చైర్మన్ గా నాదెళ్ల రమేష్,కోశాధికారిగా నవీన్ చౌదరిలు పర్యవేక్షించారన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం నిమ్మనపల్లి సర్కిల్లో ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహం ఉండటం మదనపల్లెకే గర్వకారణమన్నారు. నిమ్మనపల్లి సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం కోసం అప్పట్లో మున్సిపాలిటిలో ప్రతిపక్ష వైయస్సార్సీపి పాలకవర్గం అధికారంలో ఉన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా చొరవతో,విగ్రహ ఏర్పాటుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారన్నారు.

ఇందుకు సహకరించిన అప్పటి కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా కౌన్సిల్లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి ఆమోదం చెప్పిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మరియు ఎన్టీఆర్ ట్రస్ట్ కోశాధికారి నవీన్ కుమార్ చౌదరి మాట్లాడుతూ నిమ్మనపల్లి కూడలిలో ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేయడానికి సహాక రించిన ప్రతి ఒక్కరికి,ప్రారంభోత్స వానికి హాజరైన ఎన్టీఆర్ అభిమానులు,టిడిపి నాయకులకు,కార్యకర్తలకు,ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్నారు. అనంతరం నిమ్మనపల్లి కూడలిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ బస్సు షెల్టరును ఎమ్మెల్యే షాజహాన్ బాషా పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.

# వచ్చే నెల నుంచి ప్రతి ఇంటికి యూనిక్ ఐడీ కార్డుల పంపిణీ..

## -ఇంటింటి సర్వేతో పాటు ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతోంది:
## -స్వర్ణ గ్రామ అధికారి దొరస్వామి..




పీలేరు (ప్రజాసీమ):వచ్చే నెల నుంచి ప్రతి కుటుంబానికి యూనిక్ ఐడీ కార్డులను పంపిణీ చేయనున్నట్లు పీలేరు మండల స్వర్ణ గ్రామ అధికారి దొరస్వామి వెల్లడించారు. ఆయా కుటుంబాలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన ఈ కార్డులు ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఓటరు నమోదు కార్యక్రమంతో పాటు సమగ్ర ఇంటింటి సర్వే కూడా కొనసాగుతోందని పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ, పీలేరు మండల పరిధిలో ఐదు స్వర్ణ గ్రామాలు ఉన్నాయని, వాటి పరిధిలో సుమారు 76,500 మంది జనాభా నివసిస్తున్నారని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గ ప్రచార కార్యదర్శి పోలిశెట్టి సురేంద్ర మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఓటరు నమోదు కార్యక్రమంతో పాటు సామాజిక, ఆర్థిక సర్వే కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటింటి సర్వేలో ప్రజలు తమ కుటుంబాలకు సంబంధించిన వివరాలను పరిశీలించి, ఏవైనా తప్పులు లేదా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకునే అవకాశం కల్పించబడిందని ఆయన చెప్పారు. ఈ నెల 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే కొనసాగుతుందని ప్రజలు అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోరారు. అనంతరం గ్రామసభలో ప్రజలకు సర్వే విధానం, యూనిక్ ఐడీ కార్డుల ప్రయోజనాలు, ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి యుగంధర్, కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి, సిబ్బంది రెడ్డి ప్రసాద్ రెడ్డి, తులసి రామిరెడ్డి, బీఎల్ఓ భాస్కర్, నాయకులు అమర్నాథ్ రెడ్డి, లక్ష్మీకాంత్‌తో పాటు పలువురు అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాడ వీధుల్లో పర్యటించిన అధికారులు, ధర్మకర్తల మండలి

## - రథోత్సవం భద్రత - ముందస్తు చర్యలు ఏర్పాట్ల పై అధికారుల సమీక్ష





సింగరాయకొండ, జూన్ 19 : బ్రహ్మోత్సవాల లో ప్రధాన ఘట్టం మాడవీధుల్లో రథోత్సవం సందర్భం గా భక్తులకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం,అవాంఛనీయ సంఘటనలు, అడ్డంకులు లేకుండా చూసేందుకు దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు,కార్యనిర్వహణ అధికారి పాతకోట కృష్ణవేణి, తహసీల్దార్ ఎన్ వి బి రాజేష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీహరి, విద్యుత్ అధికారి, టి డి పి నాయకులు, మోతకాపులు పాత సింగరాయకొండ మాడవీధుల్లో కలియ తిరిగారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో చోటు చేసుకున్న సంఘటన ల నేపద్యం లో చేపట్టాల్సిన రక్షణ, బందోబస్తు, అవరోధాలు తొలగింపు, శాంతి భద్రతలు, రథోత్సవం జరిగే ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపి వేత వెంట వెంటనే పునరుద్ధరణ, రోడ్డు ఇరుపక్కల మట్టి తొలగింపు ఇతర అంశాల పై అధికారులు సమీక్షించారు. స్వచ్ఛ పాత సింగరాయకొండ కార్యక్రమం సందర్భంగా గ్రామం లో పర్యటించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదేశాల మేరకు వీధుల శుభ్రత, భద్రత, రోడ్డుకి ఇరువైపుల పేరుకు పోయిన ఒండ్రు మట్టి తొలగింపు పై చైర్మన్ దృష్టి పెట్టి చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులతో చర్చించారు.

# సినిమా న్యూస్

## 'లాస్ట్ మినిట్ కాస్టింగ్ చేంజ్' వెనుక ఉండే ప్రాక్టికల్ కారణాలేంటి?





టాలీవుడ్‌లో ఒక సినిమా పట్టాలెక్కే ముందు లేదా షూటింగ్ సగం అయ్యాక కూడా హీరోయిన్లు మారిపోవడం మనం తరచూ చూస్తూనే ఉంటాం. తాజాగా నితిన్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కాంబోలో వస్తున్న రొమాంటిక్ కామెడీ మూవీ నుంచి రితికా నాయక్ తప్పుకోగా ఆ ప్లేస్‌లోకి 'బేబీ' బ్యూటీ వైష్ణవి చైతన్య వచ్చింది. అయితే, ఇలా లాస్ట్ మినిట్‌లో స్టార్ హీరోయిన్లను సైతం ప్రాజెక్టుల నుండి మార్చేయడం వెనుక కేవలం పాత్ర ప్రాధాన్యత మాత్రమే కాదు.. ఇండస్ట్రీలో ఎవరికీ తెలియని కొన్ని షాకింగ్ రీజన్స్, ప్రాక్టికల్ సమస్యలు ఉంటాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. డైరెక్టర్ కాగితం మీద కథ రాసుకున్నప్పుడు ఒక నటి ఆ పాత్రకు పర్ఫెక్ట్ అని మేకర్స్ అనుకుంటారు. కానీ, షూటింగ్ లొకేషన్‌లో కాస్ట్యూమ్స్ వేసి 'లుక్ టెస్ట్' చేశాక లేదా మొదటి షాట్ తీశాక.. ఆ క్యారెక్టర్‌కు ఆమె అనుకున్నంతగా సెట్ అవ్వడం లేదని దర్శకుడికి అనిపించవచ్చు. ఇక వెంటనే సినిమా అవుట్‌పుట్ ఎక్కడ పాడవుతుందో అనే భయంతో, మేకర్స్ చివరి నిమిషంలోనైనా సరే కఠినమైన నిర్ణయం తీసుకుని హీరోయిన్‌ను మార్చేస్తుంటారు. మరోవైపు సినిమా ఇండస్ట్రీలో ఏదైనా ప్రాజెక్ట్ అనుకున్న టైమ్‌కిస్టార్ట్ అవ్వడం చాలా అరుదు. ఒకవేళ మొదటి షెడ్యూల్ ప్లాన్ చేసిన దానికంటే కొన్ని వారాలు లేట్ అయితే, అప్పటికే బుక్ చేసుకున్న హీరోయిన్ డేట్స్ వేరే సినిమాలతో ఒకే అవుతాయి. అలాంటప్పుడు ఆ హీరోయిన్ ఆ ప్రాజెక్ట్ నుండి తప్పుకోక తప్పదు. మేకర్స్ కూడాషూటింగ్ ఆపలేరు కాబట్టి వెంటనే వేరే ఆప్షన్‌ను వెతుక్కుంటారు. మార్చి 10 నుంచే మెగా టోర్నీ? బీసీసీఐ జాయింట్ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించిన వివరాల ప్రకారం.. మార్చి 10 నుంచి మే 15 మధ్య ఐపీఎల్ నిర్వహించే ప్రతిపాదనపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌తో ముమ్మరంగా చర్చలు కొనసాగుతున్నాయి. సాధారణంగా మార్చి ఆఖర్లో ప్రారంభమయ్యే టోర్నీని ఈసారి దాదాపు 18 రోజుల ముందుగానే స్క్రీన్ పైకి తీసుకురావాలని చూస్తున్నారు. అయితే మ్యాచ్‌ల సంఖ్య పెరుగుతుందా? అనే సందేహాలకూ ఆయన క్లారిటీ ఇచ్చారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్ షెడ్యూల్ దృష్ట్యా మ్యాచ్‌ల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 74 నుంచీ 94కు పెంచే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. కాబట్టి గత సీజన్‌ల మాదిరిగానే 74 మ్యాచ్‌లతోనే టోర్నీ నిర్వహించే అవకాశమే ఎక్కువగా కనిపిస్తోంది. దీనివల్ల ఆటగాళ్లపై అదనపు భారం పడదు. వన్డే ప్రపంచకప్ ఎఫెక్ట్! షెడ్యూల్‌ను ముందుకు జరపడానికి కేవలం ఎండలు మాత్రమే కారణం కాదు.. 2027లో జరగబోయే ఐసీసీ వన్డే ప్రపంచకప్ కూడా మరొక ప్రధాన కారణం. 2027 చివర్లో దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా వన్డే ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ మెగా టోర్నీకి భారత ఆటగాళ్లు తగిన విశ్రాంతి తీసుకోవడానికి, షెడ్యూల్‌కు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండటానికి ఐపీఎల్‌ను మే నెల మధ్యలోనే ముగించాలనేది బీసీసీఐ మాస్టర్ ప్లాన్. అధికారిక ప్రకటన ఎప్పుడు? అయితే ఇప్పటివరకు ఈ సరికొత్త తుది షెడ్యూల్‌పై బీసీసీఐ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. రాబోయే గవర్నింగ్ కౌన్సిల్ సమావేశాల అనంతరం పూర్తి వివరాలతో కూడిన అధికారిక షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. అయినప్పటికీ ఐపీఎల్‌ను ముందే ప్రారంభించాలనే ప్రతిపాదన క్రికెట్ అభిమానుల్లో భారీ అంచనాలను, ఉత్కంఠను పెంచేసింది. వచ్చే సీజన్ ఎప్పుడు ప్రారంభమవుతుందో అని ఫ్యాన్స్ ఇప్పుడే క్యాలెండర్లు తిరగేస్తున్నారు!



## అక్క లక్కీ హీరోయిన్.. మరి తమ్ముడు?





సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోలు, దర్శకుల వారసులు ఎంట్రీ ఇవ్వడం కొత్త విషయం కాదు. అయితే ఒకే ఫ్యామిలీ నుంచి వచ్చిన వారసుల్లో ఒకరు సక్సెస్ అయితే, మిగిలిన వారిపై అంచనాలు పెరగడం సహజం. ఇప్పుడు దర్శకుడు శంకర్ కుటుంబంలో అలాంటి పరిస్థితే కనిపిస్తోంది. ఇప్పటికే చిన్న కూతురు అదితి శంకర్ హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుని లక్కీ బ్యూటీగా పేరు సంపాదించగా.. ఇప్పుడు కొడుకు అర్జిత్ శంకర్ హీరోగా ఎంట్రీ ఇవ్వడంతో ఆసక్తికర చర్చ మొదలైంది. అయితే శంకర్ పెద్ద కూతురు ఐశ్వర్య శంకర్ మెడిసిన్ పూర్తి చేసి సినిమాలకు దూరంగా ఉన్నారు. కానీ చిన్న కూతురు అదితి శంకర్ మాత్రం తన కెరీర్ ను పూర్తిగా సినిమాల వైపే తీసుకొచ్చారు. ఎంబీబీఎస్ పూర్తి చేసిన తర్వాత సినిమాలపై ఉన్న ఆసక్తితో హీరోయిన్ గా పరిచయమయ్యారు. కార్తీ హీరోగా తెరకెక్కిన విరుమాన్ చిత్రంతో హీరోయిన్ గా పరిచయమైన అదితి, తొలి సినిమాతోనే ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆ సినిమా కమర్షియల్ గా మంచి విజయం సాధించడంతో ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. ఆ తర్వాత శివకార్తికేయన్ హీరోగా నటించిన మావీరన్ లో కనిపించారు. ఆ చిత్రం కూడా బాక్సాఫీస్ వద్ద మంచి రిజల్ట్ సాధించింది. యాక్టింగ్ తోపాటు సింగర్ గా కూడా ఆమె తన టాలెంట్ ను చాటుకున్నారు. కొన్ని చిత్రాల్లో పాటలు పాడి ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతం తమిళంలో పలు క్రేజీ ప్రాజెక్టుల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవల తెలుగులో భైరవం చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఇక్కడ కూడా గుర్తింపు పొందారు. ఇక ఇప్పుడు అదే కుటుంబం నుంచి మరో వారసుడు సినీ రంగంలోకి అడుగు పెడుతున్నారు. అర్జిత్ శంకర్ అమెరికాలో ఫిల్మ్ మేకింగ్ లో ట్రైనింగ్ తీసుకున్నారు. చాలా కాలంగా ఆయన సినీ ఎంట్రీపై ప్రచారం జరుగుతూనే ఉంది. అయితే తాజాగా ఆ ప్రచారానికి చెక్ పెట్టి హీరోగా తన తొలి సినిమాను అధికారికంగా ప్రారంభించారు. అర్జిత్ నటిస్తున్న తొలి చిత్రానికి లవర్ బాయ్ అనే టైటిల్ ను ఫిక్స్ చేశారు. ఆ సినిమాకు అట్లీ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసిన అశోక్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తుండటం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. యూత్ ఫుల్ యాక్షన్ రొమాంటిక్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమా స్టార్ట్ కావడంతో ఇప్పుడు ఒకే చర్చ వినిపిస్తోంది. అక్క అదితి శంకర్ కెరీర్ ప్రారంభంలోనే హిట్లు అందుకుని లక్కీ హీరోయిన్ గా పేరు తెచ్చుకున్నారు.

## జెన్ జీ పెళ్లి గురించి ఏం ఆలోచిస్తోంది.. రష్మిక ఏమన్నారంటే?



ప్రస్తుత జనరేషన్ (జెన్-జీ) లైఫ్ స్టైల్, ఆలోచనలు పాత తరంతో పోలిస్తే చాలా డిఫరెంట్‌గా ఉంటున్నాయి. ముఖ్యంగా 'పెళ్లి' అనే కాన్సెప్ట్‌ను ఈ తరం యూత్ చూసే విధానం పూర్తిగా మారిపోయింది. తాజాగా నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఒక ఇంటర్వ్యూలో పెళ్లి గురించి, అలాగే నేటి యువత ఆలోచనా తీరు గురించి కొన్ని చాలా ఇంట్రెస్టింగ్ అండ్ బోల్డ్ కామెంట్స్ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో రష్మిక చేసిన ఈ వ్యాఖ్యలు తెగ వైరల్ అవుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం..

పెళ్లి ఒక అవుట్ డేటెడ్ కాన్సెప్ట్?: ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో రష్మికకు నేటి తరం జెన్-జీ పెళ్లిని ఒక 'అవుట్ డేటెడ్' కాన్సెప్ట్‌గా భావిస్తోందనే ప్రశ్న ఎదురైంది. దీనికి ఆమె చాలా ప్రాక్టికల్‌గా స్పందించారు. సమాజం పెళ్లి విషయంలో కొన్ని కఠినమైన రూల్స్ పెట్టిందని, ముఖ్యంగా అమ్మాయిలకు ఒక నిర్దిష్ట వయసు రాగానే కచ్చితంగా పెళ్లి చేసేయాలనే ఒత్తిడి తెస్తుందని రష్మిక అన్నారు. ఇక సొసైటీ పెట్టిన ఇలాంటి రూల్స్ నచ్చకే నేటి యూత్ పెళ్లికి దూరంగా ఉండాలని ఆలోచిస్తోందని ఆమె చెప్పుకొచ్చారు. సమాజం రూల్స్ కాదు.. పార్ట్‌నర్స్ ఇష్టం ముఖ్యం: పెళ్లి అనేది కేవలం సమాజం పెట్టిన రూల్స్ కోసమో, ఎవరో ఏదో అనుకుంటారనో చేసుకోవాల్సిన అవసరం లేదని రష్మిక తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. పెళ్లి బంధంలోకి అడుగుపెట్టే ఇద్దరు భాగస్వాములు ఒకరినొకరు ఎలా అర్థం చేసుకుంటున్నారు, వారు కలిసి ఎలా ఉండాలనుకుంటున్నారు అనేదే అన్నింటికంటే ముఖ్యమని స్పష్టం చేశారు. ఇక సమాజం కండిషన్ల కంటే పార్ట్‌నర్స్ ఇష్టానికే ఎక్కువ ప్రయారిటీ ఇవ్వాలని రష్మిక అన్నారు. బ్యాక్ టు బ్యాక్ చిత్రాలతో రష్మిక లైనప్: ఒకవైపు ఇలాంటి బోల్డ్ స్టేట్‌మెంట్లతో వార్తల్లో నిలుస్తున్న రష్మిక.. సినిమాల పరంగానూ ఈ ఏడాది ఫుల్ జోరు చూపిస్తోంది. ఆమె నటించిన 'కాక్‌టైల్ 2' ఈరోజే విడుదలై మంచి టాక్ తెచ్చుకుంటోంది. దీనితో పాటు ఈ ఏడాది మరో రెండు భారీ సినిమాలు ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నాయి. విజయ్ దేవరకొండ సరసన ఆమె నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'రణబాలి' సెప్టెంబర్‌లో విడుదల కానుంది. అలాగే ఆమె లేడీ ఓరియెంటెడ్ ప్యాన్-ఇండియా యాక్షన్ చిత్రం 'మైసా' డిసెంబర్ కానుకగా థియేటర్లలోకి రాబోతోంది.

## ఓటీటీ పార్ట్నర్ ఫిక్స్ చేసుకున్న మా ఇంటి బంగారం.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?



నందిని రెడ్డి దర్శకత్వంలో స్టార్ హీరోయిన్ సమంత తాజాగా నటించిన చిత్రం మా ఇంటి బంగారం. శ్రీముఖి , అర్చన , గుల్షన్ దేవయ్య తదితరులు కీలకపాత్రలు పోషిస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ప్రస్తుతం ఆడియన్స్ నుంచి మంచి స్పందన అందుకుంటోంది. కొంతమంది సినిమాలో సమంత తన యాక్షన్ పర్ఫామెన్స్ తో ఫ్యామిలీ సన్నివేశాలలో ఒదిగిపోయింది అని కామెంట్ చేస్తుంటే.. మరొకవైపు సమంతా తోడికోడలిగా శ్రీముఖి అద్భుతంగా నటించింది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే సమంత ఈ సినిమాతో నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆడియన్స్ ను అలరిస్తోంది. ఈ సినిమా వీకెండ్స్ లో ప్రేక్షకుల ముందుకు రావడం.. మరొకవైపు ఈ సినిమాకు పోటీగా మరొక సినిమా విడుదల లేకపోవడం ఈ సినిమాకు బాగా కలిసొచ్చేలా కనిపిస్తోంది. ఇకపోతే సినిమా థియేటర్లలోకి వచ్చిన నేపథ్యంలో మరొకవైపు ఓటీటీ లవర్స్ ఈ సినిమా ఎప్పుడు స్ట్రీమింగ్ కి వస్తుంది ? ఏ ఓటిటి ప్లాట్ఫారం ద్వారా అందుబాటులోకి రాబోతోంది ?

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma